529058901

శరీర వికాసము అంతకంతకు పెంచుకుంటూ పోతున్నప్పటికిని వారి జీవితము ప్రాకృత జీవితమంతో పడివున్నది. ఈ ప్రాకృత మనగా ఏమిటి? ఇది ప్రాపంచిక సంబంధమైనది. ప్రాకృతమని భావిస్తున్నాము. ప్రాకృతస్థితి అనగా అదికాదు. నిరంతరము ఇంద్రియానందము పొందే నిమిత్తమై తన జీవితమును, తనకాలమును, తనకాయమును దుర్వినియోగము చేస్తున్నాడేగాని అన్నింటికిని ఆధారమైన తత్వము ఏమిటి? అనే సత్యమును విచారించుకోలేక పోతున్నారు. చూచునది కన్నులని భ్రమిస్తున్నాము. మాటాడునది నోరు అని భ్రమిస్తున్నాము. వినేది చెవులని భ్రమిస్తున్నాము. ఇదే ప్రాకృతమైన స్థితి. చూచేది కన్నులు కాదు. వినేవి చెవులు కాదు. మాటాడునది నోరు కాదు. అన్నింటికిని ఆధారమై అధిష్ఠానమై వుండిన ఆత్మ తత్వమే యీ ఇంద్రియముల ద్వారా అన్ని పనులు చేయిస్తున్నది. Fan తిరుగుతున్నది. బల్బులు వెలుగుతున్నాయి. స్టౌ వంట చేస్తున్నది. మిషన్ వర్క్ చేస్తున్నది. అది అనుకుంటే యివన్నీ కరెంటు ఆఫ్ చేస్తే తిరుగుతుందా, వెలుగుతుందా. ఈ కరెంటే లేకపోతే fan తిరగ్గలదా? బల్బు వెలగగలదా? స్టౌ వంట చేయగలదా? మిషన్ వర్క్ చేయగలదా? కాదు కాదు అన్నింటికిని కరెంటే ఆధారము. అదియే మానవుని యందున్న దివ్యశక్తి. అదియే ఆత్మ. ఆ ఆత్మతత్వం చేతనే మానవుని యందున్న సర్వాంగములు కూడను పని చేయగలుగుతున్నాయి. Dead body వుంటుంది. కన్నులున్నాయి కాని చూడగల్గుతుందా! చెవులున్నాయి. వినగలుగుతున్నాయా? నోరుంది. మాట్లాడగలుగుతుందా! పూర్వం మాట్లాడేవాడు, పూర్వం చూచేవాడు పూర్వం విన్నటువంటివాడు యీ దేహములో లేడు. కనుకనే యివన్నీ స్తంభించి పోయాయి. కేవలం ఒక విధమైన జడప్రాయంగా మారిపోయింది.

ఈ ఇంద్రియముల ఆనందము నిమిత్తమై, ఇంద్రియముల యొక్క సుఖము నిమిత్తమై పవిత్రమైన మానవత్వాన్ని వ్యర్థం చేస్తున్నాడు మానవుడు. చదువులు చదివే కొలది ఇంద్రియ భ్రాంతి అధికమవుతున్నదే గాని యీ సత్యాన్ని గుర్తించుకోలేని మూర్ఖత్వం వారిలో పెరిగిపోతుంది. ఇంక విద్య పెరిగే కొలది ఇంద్రియ భోగములు, ఇంద్రియ ఆనందములు, ఇంద్రియ సుఖాలు ఆశిస్తున్నారు. ఇంక ఏమిటి యీ చదువుయొక్క విలువ? ఈ చదువులయొక్క విశిష్టత ఏమిటి? కేవలం పొట్టపోసుకునే కోసమా యీ చదువులు? అంత జ్ఞానాన్ని అర్థంచేసుకోలేని చదువులంతా అగ్నిలో వేసినా కాలవు. కనుక ఆత్మతో పాటు విద్యను కూడా అనుభవించినప్పుడే సంస్కారముతో బాటు చదువులు కూడా ఏర్పడతాయి. కేవలము మానవుడు అన్నీ తానే చేయగలుగుతున్నానని, తానే చూడగలుగుతున్నానని, తనకే యీ విధమైన విల్ పవర్ వుందని భావిస్తున్నాడు. 'కదలదు నాదు సంకల్పము బెనిదే గర్వపోదయున్.' దైవానుగ్రహము లేకపోతే మానవుడు అడుగైనా ముందుకు వేయలేడు.

529058902

కానీ నేను చేస్తున్నాననే అహంకారానికి అవకాశమిచ్చి, అజ్ఞాన స్థితిలో దినదినమునకు దిగజారిపోతున్నాడు. అహంకారముండినంత వరకు మానవునికి ఆత్మవిషయం యేమాత్రము అర్థము కాదు. అహంకారమంటే ఏమిటి? దేహ భ్రాంతియే అహంకారము. దేహము ఒక పనిముట్టు. ఈ పనిముట్టును ఆధారంగా చేసుకొని నీవు పని ఆచరించాలి. మనం యీ పనిముట్టు అనే దేహమునకే ప్రాధాన్యము యిస్తున్నాముగాని యీ పనిని ఆచరింపచేసే శక్తికి మనము యేమాత్రం అవకాశం ఇవ్వటంలేదు. ఇట్టి దివ్యత్వాన్ని, యిట్టి సమత్వాన్ని, యిట్టి బ్రహ్మత్వాన్ని చాటే నిమిత్తమై అవతారములు వస్తూవుంటాయి.

ఎందుకంటే సత్యాన్ని నిరూపించే శక్తి ఒకటి అత్యవసరం. పూలు, సూది దారం వున్నాయి. పుష్పమాల తానగునా? కుట్టేవాడు వుండాలి కదా! ప్రమిద, వత్తి, నూనె కలవు. దీపము వెలుగునా? ముట్టించేవాడు ఒకడు వుండాలి కదా! అదే విధముగనే విద్యగలదు. అక్షరము కలదు. అక్షరము యొక్క రూపాన్ని నిరూపించే చదువు వుండాలి కదా! దానిని సక్రమమైన మార్గములో ప్రవేశపెట్టి అర్థము గావించే నిమిత్తమై బోధించేవారు ఒకరు వుండాలి కదా! స్వర్ణము, రత్నాలు కలవు. సొమ్ములు నిర్మాణమగునా? ఈ బొమ్మలోనికి ఆ రత్నాలు చొప్పించేవాడు ఒకడు వుండాలి కదా! మానవత్వమనేది ఒక సువర్ణము వంటిది. శారి తెలివి తేటలు రత్నముల వంటివి. దానిని సరియైన రీతిలో వుపయోగించుకొనే వానిని నీవు గుర్తించుకోకపోతే సువర్ణములకు, రత్నములకు కూడా విలువ పోతుంది. కబీర్ దాస్ చెప్పాడు 'నామ నిరూపణా మూలవితంతే' రత్నము యొక్క విలువ తెలియనివాడు దానిని దుర్వినియోగం చేసుకుంటాడు. ఎవడో రత్నము యొక్క విలువ తెలుసుకుంటాడో వాని జీవితంలో చాలా శాంతి భద్రతలు యేర్పడతాయి. అదే విధముగా భగవంతుని యొక్క రూపనామములనే రత్నముల యొక్క విలువను గుర్తించినవాడు మాత్రమే దానిని సక్రమమైన రీతిలో వినియోగించుకోగలడు. దానిని చులకనగా భావించే మూర్ఖుడు తద్వారా తన జీవితమునే వ్యర్థము చేసుకుంటాడు. కనుక అట్టి విలువ గుర్తించే మానవత్వం యీనాడు క్షీణించిపోయింది. మానవుడుగా వున్నాడుగాని మానవత్వం శూన్యమైపోయింది. కనుకనే ఆకారం చూచి మానవుడని భ్రమించవద్దు. ఆకార మానవుని వలన లోకానికి రవంతమాత్రం ప్రయోజనం లేదు. ఆచార మానవుడు కావాలి. విచార మానవుడు అభివృద్ధి కావాలి. ఆచార విచారములు వుండినప్పుడే మానవత్వం సార్థకమవుతుంది.

ఈనాడు విచారణా శక్తి వుంది. ప్రయోజనం ఏమిటి? మంచిని చెడ్డగా చెడ్డను మంచిగా చూస్తున్నాడు. కనుక యీ విచారణాశక్తి వుండి ప్రయోజనం లేదు. ఆచరణతో కూడిన విచారణ వుండినప్పుడే సరియైన అర్థము గుర్తించగలరు. ఒక చిన్న ఉదాహరణము. ఘంటాకర్ణుడు అని ఒక వ్యక్తి వుండేవాడు. ఇతను కుబేరుని యొక్క సోదరుడు. అతనికి ఆస్తిపాస్తులందుగాని, ధనకనక వస్తువాహనాదులందుగాని యేమాత్రం కూడా తక్కువ కాదు. ఇతను బదరికాశ్రమము అనే అడవులలో సంచరించాడు. ఇతని నిత్య

529058903

జీవితం ఏమిటి? బ్రహ్మ ముహూర్తములో లేస్తాడు. ధ్యాన సమాధులంతా అనుభవిస్తాడు. తన యొక్క ఆయుధాలు చేత పూనుతాడు. అడవులకు ప్రయాణమవుతాడు. అడుగుపెట్టినప్పుడంతా హరినామాన్ని స్మరిస్తాడు. ఉచ్ఛ్వాస నిశ్వాసము లే రీతిగా జరుగుతున్నాయో రామస్మరణ కూడా ఆరీతిగా జరుగుతోంది. కానీ చేతులతో మాత్రం మృగాలను చంపుతున్నాడు. ఇతని యొక్క ఆహారం వికారం. ఆ వికారమునకు తగినట్లుగానే ఆహారములను చేస్తున్నాడు. ఏ ప్రాణి కంటికి కనబడినా దానిని చంపటం. ఆ చంపే సమయంలో హరిఓం అనటం. దానిని చంపటం. ఈ విధంగా సంచరిస్తూ జీవితాన్ని గడుపుతున్నాడు. పరమ భక్తుడు యీ ఘంటాకర్ణుడు. ఒకనాడు కృష్ణుడు బదరికాశ్రమానికి వెళ్ళాడు. వశిష్ఠ, జమదగ్ని వీరినంతా సంప్రదించి రావటానికి. ఇలాంటి గొప్ప ఋషులనంతా సంప్రదించాలని వెళ్ళాడు. ఎందుకు వారిని సంప్రదించాలి. ఋషి మానస సంచారి భగవంతుడు. కనుక యీ ఋషుల యొక్క యోగక్షేమాలు విచారించే నిమిత్తమై ప్రత్యక్షంగా తానే ప్రయాణం చేస్తూ వచ్చాడు. వారిలో సంప్రదించి, వారి యోగక్షేమాలంతా విచారించి వారి ధ్యాన సమాధులంతా విచారించి చక్కగా జరుగుతున్నాయా లేదా అని చక్కగా విచారించాడు. వారికి యీ ధ్యాన సమాధులంతా యేమైనా అభ్యంతరాలు జరుగుతున్నాయా? ఇలాంటి అభ్యంతరాలు జరుగుతుంటే వానిని నివారించేందుకు నేను సిద్ధంగా వున్నాను అని వారికి హామీ యిచ్చాడు వారు మాకెట్టి అభ్యంతరాలు లేవు పవిత్రమైన హిమాచలమున కూర్చుని బదరికాశ్రమములో మేము నివాసం చేస్తూ భగవంతుని ఆనందాన్ని అమితంగా పొందుతున్నామన్నారు. అక్కడి నుండి అరణ్యంలోకి ప్రయాణమయ్యాడు. కృష్ణుడు ప్రయాణమై పోతున్న సమయంలో ఒక పెద్ద గుంపు వచ్చింది. హరిఓం హరిఓం అని నామస్మరణ చేస్తూ వస్తున్నారు. వారి ఆకారములు చూస్తే మహా భయంకరంగా వున్నాయి. వారి తర్వాత ఒకడు మహారాజు వలె వస్తున్నాడు. హరిఓం అనుకుంటూ ఇతగాడు యీ యొక్క పరివారానికి అతను అధిపతి. వీరి భయంకర శబ్దములు విని మృగములన్నీ పరుగెత్తి పోతున్నాయి. దానిపైన గురిపెట్టి అదే పనిగా వానిని కొడుతున్నారు. కృష్ణుడు యోచన చేశాడు. చెప్పేది నామస్మరణ. చేసేది జీవహింస. దేవుని పూజించటం. జీవుని హింసించటం. ఏమిటి దీని అర్థం. ఆవిధంగా చూస్తూ వుండగనే సాయంకాలమైంది. చక్కని కాలము. 5-45 అయింది. ఎక్కడి వారక్కడ కూర్చున్నారు. ఘంటాకర్ణుడు కూర్చున్నాడు. meditation start చేశారు. ఏకాలంలో వారి సాధనా క్రమమునే మాత్రం కూడా విడలేదు. అంతసేపూ వారిని తొందర చేయకూడదని కృష్ణుడు ఒక చెట్టు చాటున కూర్చున్నాడు. ఇంక మెడిటేషన్ అయిపోయింది. హరిఓం అని లేచాడు. ఘంటాకర్ణుడు. తక్షణమే ప్రత్యక్షమయ్యాడు. మీరెవరు? మీ నామధేయమేమిటి? మీ కర్తవ్యమేమిటి? మీరు చేసే యీ ధ్యానమేమిటి? అని అనేక రకాలుగా ప్రశ్నించాడు. ఈ కృష్ణుని యొక్క తేజస్సును చూచి ఋషులంతా పూర్వం తపస్సు చేసి వేదాహమేతం పురుషం మహాన్తం ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్. అని అన్నట్లు వంటి దృశ్యము యీ ఘంటాకర్ణుని

529058904

నేత్రములకు చేరింది. కోటి సూర్యుల కాంతి లో వెలుగులొందిన యీ కృష్ణుని యొక్క ముఖము. ఆ యొక్క దివ్య జ్యోతికి సంబంధించిన యీ కళను చూచి ఘంటాకర్ణుడు చాలా మైమరిచి పోయాడు. తనకు తెలియకుండానే మోకాళ్లపైన కూర్చున్నాడు. తన చేతి యందున్న ఆయుధా లంతా ప్రక్కకు పడవేశాడు. రెండు చేతులను చేర్చాడు. మహానుభావా! మీరెవరు? తాను చెప్పాడు కృష్ణుడు నేనెవరు అనేది నీకు తెలియదా? నిత్యము ధ్యానము చేస్తున్నావు ఎవరి ని చేస్తున్నావు ధ్యానము? కేవలం హరి హరి అని నాలుకతో మాత్రం వుచ్ఛరిస్తున్నావే గాని దేనిని నీవు ధ్యానం చేస్తున్నావు?' 'దివ్య జ్యోతిర్మయమైన పరమాత్ముని నేను ధ్యానం చేస్తున్నాను' అన్నాడు. ఆ జ్యోతియే యీ రూపాన్ని ధరించింది అన్నాడు కృష్ణుడు. నా పేరు కృష్ణుడు అన్నాడు. కృష్ణ వాసుదేవ పరమాత్మ అప్రమేయ వరద హరి ముకుంద నిన్ను చూడ గంటి నీ కృపకను గొంటి అఖిల సౌఖ్యఫలముల నందగంటి' అన్నాడు. అప్రమేయుడవు నీకు ప్రమాణములు లేవు. ఒక్కొక్కరు ఒక్కొక్క ప్రమాణముతో నిన్ను నిరూపిస్తారు కాని యిది చాలా బుద్ధి తక్కువ. నీవు ప్రమాణ రహితుడవు. సముద్రమునైనా కొలత వేయవ చ్చును. భగవంతుని యిట్టిది అట్టిది అని కొలత వేసే అధికారం ఎవరికీ లేదు. కనుకనే అతనిని అప్రమేయుడు అన్నారు. అప్రమేయ అనగా ప్రత్యక్ష ప్రమాణము, అనుమాన ప్రమా ణము, శబ్ద ప్రమాణము అని మూడు ప్రమాణాలు. ఈ మూడు ప్రమాణములకు అతీతమై నవాడు. కారణమేమనగా శబ్ద ప్రమాణమైన వేదము కూడా కొంతవరకు మాత్రమే పో తుంది. ఆ లిమిట్ దాటిన తరువాత యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ! వాక్కు చేతగాని, మనస్సు చేతగాని, యింకే విధమైన భావము చేతగాని నిన్ను వర్ణించుటకు సా ధ్యము కాదు. అంతేకాదు ఇవన్నీ వదులుకున్న తర్వాతనే నీవు నాకు లభ్యమవుతావు అని కూడా వేదం బోధిస్తుంది. ఓ భగవంతుడా! న కర్మణా న ప్రజయా ధనేన త్యాగేనైకే అమృతత్వమా నశుః. నీ యొక్క అమృతత్వం నాకు లభించాలనుకుంటే కర్మల చేత కాదు. సత్సంపత్తి చేత కాదు. విద్య చేత కాదు. తపస్సు చేత కాదు. దానధర్మముల చేత కాదు. త్యాగము చేతనే యీ యొక్క భోగము నాకు లభిస్తుంది. ఇవన్నీ కూడను ప్రాకృతమైనటువంటివే. ఈ ప్రాకృతమైనదంతా ప్రవృత్తి మాత్రమే. అనగా అప్పటికప్పుడు పుట్టేవి. అప్పుడే పోయేవి.

ఒక చిన్న ఉదాహరణము. ఒక వ్యక్తిగాని లేక ఒక విషయంగాని శాశ్వతం గా వుండేది ఒక్కటి మీరు చెప్పండి. అన్నీ మార్పు చెందేవే. కనుకనే అన్ని మార్పు చెం దేవాటిలో మార్పు చెందనిది ఒకటి వుంది. అదియే ఆత్మతత్వము. దానిని గుర్తించాలనుకు న్నప్పుడు దానికి తగిన అంతర్దృష్టిని కూర్చుకోవాలి. ఎవరు ఏ విధంగా తలచినా, దైవసంకల్ప మనేది లేకపోతే ఎంతటి బలవంతుడైనా, ఎంతటి గుణవంతుడైనా, ఎంతటి విద్యావంతుడై నా వాని శక్తి హీనమై పోతుంది. ఎంతటి బలమున్న, ఎంతటి గుణమున్న, ఎంతటి శక్తి వున్న ఏమి ప్రయోజనము? కర్ణుడంటి వాడు కడపటికేమయ్యే? కావలసినంత శక్తి వుండినది అతనికి. సూర్యవర ప్రసాదుడు. సూర్యకవచమును కూడా ధరించినవాడు.

సూర్యకుండలములను ధరించినవాడు. కావలసినంత బలము, శక్తి వున్నాయి. దైవబలము
లేకపోతే కడపటికేమయ్యె కర్ణుడంతటి వాడు. దీనికొక చిన్న ఉదాహరణము. బలరాము
నికి, రేవతికి ఒక బిడ్డ పుట్టింది. ఆమె పేరు శశికళ. బలరాముడు మొట్టమొదట యీమె
నొ ధుర్యోధనుని కుమారుడైన లక్ష్మణునకిచ్చి పెండ్లి చేయాలని. దుర్యోధనుని కుమారుడు
లక్ష్మణకుమారుడు. మొట్టమొదటి నుండి బలరాముడు యీ లక్ష్మణకుమారునికి
అన్ని విద్యలు నేర్పుతూ వచ్చాడు. చిన్న చిరునవ్వు నవ్వుతూ కృష్ణుడు చెప్పాడు. ఈ శశికళకు
లక్ష్మణునికి యేమాత్రం పొత్తు లేదు. వీరిద్దరికి యేనాటికి కుదరదు. మీరు ముందుగా
యీవిధంగా ప్లాన్ వేయుటం మంచిది కాదన్నాడు. సరే యేదో తమ్ముడు చెప్పాడని అలక్ష్య
ము చేస్తూ వచ్చాడు బలరాముడు. ఒక సన్నివేశం ప్రారంభమైంది. పాండవులంతా అరణ్యవా
సం వెళ్లారు. వారందరితో ద్రౌపది మాత్రం వెళ్లింది. సుభద్రగాని, అభిమన్యుడుగాని అరణ్యవా
సం పోలేదు. ద్వారకలోనే వున్నారు. అక్కడ లక్ష్మణకుమారునికి బలరాముడు అస్త్రవిద్యలు
నేర్పితే యిక్కడ అభిమన్యునికి కృష్ణుడు అస్త్రవిద్యలు నేర్పాడు. ఈ విధంగా చూస్తే దుర్యో
ధనునికి అర్జునునికి యే విధంగా సంబంధం లేదు. east, west గా వుంటున్నారు. ఇక్క
డ బలరాముడు నేర్పటం అక్కడ కృష్ణుడు విద్యలు నేర్పటం north south గా వున్నాయి.
east, west చోరాలంటే north south అడ్డం వస్తూ వుంటాయి. north south చేరా
లంటే east west అడ్డువస్తుంటాయి. ఈ రెండింటికి పొత్తే కుదరదు. ఈ విధమైన స్థితిలో
ఒకనాడు కృష్ణుని మాటలు వుల్లంఘించి బలరాముడు ముహూర్తం పెట్టేశాడు. లక్ష్మణ
కుమారునికి, శశిరేఖకు పెండ్లి చేయుటం. ఈ సమయంలో భగవత్సంకల్పం ఏవిధము
గా ఎలా మారుతుందో ఎవరూ చెప్పటానికి లేదు. భీముని కుమారుడైన ఘటోత్కచుడు
ఒక్క రాత్రి లోపలనే ఆ లక్ష్మణకుమారుని fromయూటు అన్నీ మార్చేశాడు. ఇక్కడ శశికళ
మనసు పూర్తిగా మార్చాడు. నాకు లక్ష్మణకుమారుడు అక్కర లేదంది శశికళ. లక్ష్మణకు
మారుడు యీ శశికళ నాకు శిరస్సుతో సమానము నాకక్కర లేదన్నాడు. ఈ ముహూర్తం
పూర్తి గావించాలని పెట్టుకున్నాడు బలరాముడు. అప్పుడింక విధిలేక తమ్ముని వద్దకొచ్చా
డు బలరాముడు. కృష్ణా! ఈ విషయంలో నీవు తప్ప యింకెవరూ నాకు సహాయం
చేసేవారు లేరు. కృష్ణుడు అప్పుడు చెప్పాడు 'బలరామా యీ యొక్క విషయంలోనే కాదు
అన్నింటిలోను నేను నీవు తప్ప ఎవరూ లేరు. ఈ ముహూర్తంలోపలనే నీ యొక్క బిడ్డ పెండ్లి
కావాలి. నేనెక్కడా చూడలేదే? ఎవరిని విచారించలేదే? ఎలా అవుతుంది యీ ముహూర్తంలో
పల' నాకు వదిలేసెయి నేను చూసుకుంటాను' అన్నాడు. 'సరే నా బిడ్డ అయినా నీ బిడ్డ అయినా
ఒకటే. నీవే పూర్తి చేయమన్నాడు.' బలరాముడు. కృష్ణుడు యింటి దగ్గరనే పరుగెత్తాడు.
పెండ్లి పందిరి రెడీగా వుంది. పురోహితులు వచ్చారు. అన్నీ సిద్ధంగా వున్నాయి. ఒక చేతితో
అభిమన్యుని, ఒక చేతితో శశికళను తీసుకు వచ్చాడు కృష్ణుడు. సుభద్ర చెప్పింది. కృష్ణా!
తండ్రి లేని సమయంలో యీ విధంగా చేస్తున్నావే అంది. అభిమన్యుడు చెప్పాడు 'అమ్మా!

529058906

నీవు యోచన చేయి. కృష్ణుడే మన సర్వస్వం. అతనే తల్లితండ్రి దైవము, సర్వమూ, ప్రియ మిత్రుడు అతడే. మనకు. ఇన్నివిధముల కృష్ణుని గుర్తించి నీవు తిరిగి యీ మాయలో పడిపోతున్నావే. అతని సంకల్పం ఎలావుందో అలా జరగనీ. ప్రతి దానికి Yes Yes Yes. ఆ విధమైనదానిని గుర్తుంచుకో మన్నాడు. ఎప్పటికీ తల్లితండ్రి అని గౌరవం ఇవ్వవచ్చును. కాని దైవము లేకుండా తల్లితండ్రులు కూడా లేరు. కనుకనే తల్లితండ్రులనే దైవస్వరూపులుగా భావించుకొని వారి ఆజ్ఞను శిరసావహించటం మన కర్తవ్యమన్నాడు. అదే మహాభారతములో అభిమన్యునికి శశికళను వివాహం చేశాడు. ఇంక ఇక్కడనుండి ప్రయాణం పలుపుతున్నాడు కృష్ణుడు. కేవలం కృష్ణుని చరిత్రలో వాళ్ళని, వీళ్ళని చంపటం అని భావించుకోటం పెద్ద అజ్ఞానము. త్రేతాయుగములో ఇచ్చిన వరములన్ని యీనాడు వారికి ఫలింపచేస్తూ వస్తున్నాడు కృష్ణుడు.

అంతేగాని కృష్ణుడు ప్రత్యేకంగా ఒక బయాను సృష్టించటము లేక వీళ్ళని చంపటము ఇలాంటివి కాదు కృష్ణుని లక్షణాలు. ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే. ఆనాడు ఇచ్చిన మాటలను యీనాడు నెరవేర్చుకుంటూ పోయాడు. ఈ విధంగా వచ్చేటప్పటికి అజ్ఞాతవాసంలో వున్నారు పాండవులు. విరాటరాజు గృహంలో వుంటున్నారు. ఇక్కడ చాలా తమాషా జరిగింది. భగవంతుని విస్మరించి లోకాన్ని విశ్వసించి జీవించే వీరులకు ధీరులకు గంభీరులకు కలిగే అవమానం ఎలాంటిదో నిరూపించాడు. దుష్ట చతుష్టయము. దుర్యోధనుడు దుశ్శాసనుడు, శకుని, కర్ణుడు. వీరు నలుగురు. చక్కగా సమకూడారు. వీరు నలుగురు ఒక్కసారిగా వస్తూ వచ్చారు. ఏమంటే విరాటరాజు గోవులనంతా కట్టివేసి, మనం యుద్ధమునకు పూర్వమే ఒక్కొక్క రాజును మనము ఈ విధంగా జయించాలి అని వీరు రిహార్సిల్సు వేస్తున్నారు. అర్జునుడుగాని భీముడుగాని, నకుల సహదేవులుగాని వస్తే వారిని ఏరీతిగా మనం పట్టుకోవాలి; అని గోవులపైన experiments చేస్తూ వచ్చారు. ఈ వార్త విరాటరాజుకు తెలిసింది. అతని కుమారుడు ఉత్తరుడు వెళ్ళినాడు. అప్పుడు విరాటరాజు కుమారుడొక్కడే వెళ్తున్నాడని అభిమానం కల్గింది. విరాటరాజు కుమార్తెకు నాట్యం నేర్పుతున్నాడు. తక్షణమే విరాటరాజు చెప్పాడు. బృహన్నలా! నీవు కుమారునితో పొమ్మన్నాడు. కొంచెం వూరు దాటిపోయాడు. అజ్ఞాతవాసము టైమ్ కూడా ముగిసిపోతోంది. ఒకటి రెండు దినములలో ఆ సంవత్సరం అయిపోతుంది. ఇంక ప్రపంచానికి పాండవులని తెలిసినా తప్పులేదు. తక్షణమే ఉత్తరుని పిలిచాడు. నీవు బాలుడవు నీకు తెలియదు. నీవు వెనుక కూర్చో నేను ముందు కూర్చుంటానని సారథ్యాన్ని అర్జునుడు తీసుకున్నాడు. అర్జునుడు వీరినంతా తరుముతూ పోతుంటే ఎక్కడివారక్కడ పరుగెత్తి పోతున్నారు. ఈ సమయంలో వీడెవడో ఉత్తరుని సేనాధిపతి వచ్చాడు. వీనిని చంపితే మహాభారత యుద్ధములో మనవి వుండవేమోనని కర్ణుడు ఏకంగా వెళ్ళిపోయాడు. కడపటికి వీరిని అవమానం చేయాలనుకున్న దుర్యోధనుని త్రాళ్ళతో కట్టాడు. ఇతనిని త్రాళ్ళతో కట్టి తీసుకుపోతుంటే దుర్యోధనుడు అనుకున్నాడు. వీడెవడో

529058907

బ్రాహ్మణుని మాదిరి వున్నాడు. కాబట్టి యీ బ్రాహ్మణునికే యింత శక్తివుంటే యీ విరాటరాజు రాజ్యంలోపల యింక పాండవులొస్తే ఏ విధంగా మనం సంహరిస్తారని అనేక విధములుగా యోచన చేస్తూ వచ్చాడు. ముందుగానే వెళ్ళిపోయాడు బృహన్నల విరాటరాజుయింటికి. రెండవ రథంలో వాడిని తీసుకురమ్మన్నాడు. ఆ మూడవ దినానికి యీ అజ్ఞాత వాసము టైము ముగిసిపోయింది. జమ్మి వృక్షము మీది ఆయుధాలన్ని తీసుకున్నారు యీ ఐదుమంది. అర్జునుడు, భీముడు, నకులుడు, సహదేవుడు అందరు వారి వారి ఆయుధాలు పట్టారు. ఇంక ద్రౌపది కూడా ఆమె సహజస్థితికి వచ్చింది. ధర్మరాజు కూర్చున్నాడు. పాండవులు నిల్చొని ఎంతనిలో సరియైన వినయముతో మాట్లాడుతున్నారు. ఈ సమయంలో దుర్యోధనుని పట్టి ధర్మరాజు వద్దకు తీసుకొని వచ్చారు. కృష్ణుడు చేసే పనంతా యిలాంటివే. వాళ్ళో వాళ్లకే దూరుగా పోయి కలిసే వాడులు. ఎవరిని హాస్యం చేయాలనుకున్నారో వారి యెదటే హాస్యమై పోయింది. అప్పుడు ధర్మరాజు వీని కట్లు విప్పి పంపించండి అంటే వాడు బ్రతికి పోడాడు. లేకుంటే దుర్యోధనుడు అక్కడనే చస్తాడు. ధర్మరాజా! వీని పరిస్థితి ఏమిటి వీనిని క్షమించాలి అన్నాడు. చూస్తున్నాడు. ఇతను ధర్మరాజు యితను భీముడు యితను అర్జునుడు యితను నకులుడు, యితను సహదేవుడు. భీముడు గుర్రుమంటున్నాడు. వాని అర్ధ ప్రాణమంతా పోయింది. ధర్మరాజు ఒక్కమాట చెప్పాడు. పరులు హింసించటానికి వస్తే మేమంతా 105 మంది. పాండవులు కౌరవులు అని భేదము వస్తే మేము 5 మందిమి కనుక యీనాడు దుర్యోధనునికి అవమానము జరిగితే మనకూ కూడా జరిగినట్లే కనుక కట్లు విప్పి వెనుకకు పంపి వేయండి. ఈ విశాల హృదయానికి ఒకవైపున సంతోషిస్తున్నాడు దుర్యోధనుడు. ఒకవైపు అయ్యో! వీరిని నేను అవమానం చేయాలనుకుంటే నేనే అవమానమైపోయానే అని బాధపడి ప్రాణము పోయిన స్థితిలో వున్నాడు. తిరిగి పోయేకంటే ప్రాణము తీసుకోటం మంచిదని ఆత్మహత్యకు సిద్ధం చేసుకున్నాడు. కర్ణుడు, దుశ్శాసనుడు వీరంతా వచ్చి నివారణచేసి కొంత ధైర్యం చెప్పి సమాధాన పరిచారు. దీనికి తగినట్లుగా కృష్ణుడు మధ్యలో వచ్చి దుర్యోధనా విజయం జరిగిందా అని అడిగాడు. పంచ ప్రాణాలలో నాలుగు ప్రాణాలు పోయాయి. ఈ విధంగా అనేకరకాలుగా కృష్ణుడు తన యొక్క అభాగ్యతను దూరంగా వుంచుకున్న దుష్టులకు యీ విధమైన పరాభవం చేసేవాడు.

ఈ సమయాన్ని పురస్కరించుకొని విరాటరాజు అర్జునుని రెండు చేతులు పట్టుకొని మీరెవరో అనుకొని యింతకాలం నేను మిమ్మల్ని గుర్తించలేకపోయాను. రాబోయే కలియుగమునకు ఆదర్శప్రాయమైన పంచప్రాణాలే యీ పంచపాండవులు. ఇలాంటి వారిని నా యింట్లో ఒక సంవత్సరం పెట్టుకోటం నాకెంత అదృష్టం అనుకున్నాడు. అర్జునా! నువ్వు నాకు మాత్రం ఉత్తరను వివాహమాడి నా మనసుకు శాంతి కలిగించమన్నాడు. ఆనాటి టీచర్సుకు యీనాటి టీచర్సుకు వుండే వ్యత్యాసం తెలుసుకోవాలి. ఈనాడు స్టూడెంట్సుని మేరేజ్ చేసుకుందుకు సిద్ధమవుతున్నారు టీచర్సు. బిడ్డలతో సమానమా. అప్పుడు

529058908

అర్జునుడు చెప్పాడు. మహారాజా నేను మీకుమార్తెకు మాస్టరుగా వచ్చాను. నాకు ఆమె పుత్రికతో సమానము. కనుక ఆమెను ఆ భావముతో చూడుటము పాపము. తలంపే మనకు రాకూడదు.

సత్ప్రవర్తన సద్బుద్ధి సత్యనిరతి
భక్తిక్రమశిక్ష కర్తవ్యపాలనంబు
నేర్పునదె గురువు విద్యార్థి నేర్వవలయు.

నేను ఆవిధమైన గురువును. ఆ పాపపు భావము రాకూడదు అన్నాడు. అప్పుడు నీవు ఇష్టమైతే నాకు అభిమన్యుడు కుమారుడు వున్నాడు నాకుమారుని చేసుకొని నాకు కోడలుగా వుండినప్పుడు నాకు కోడలు బిడ్డతో సమానము. ఆవిధముగా కావలసి వుంటె నాయింటికి తీసుకువెడతాను. అక్కడ అభిమన్యునికి శశికళ వుందని తెలియదు. అజ్ఞాతవాసములో వుంటున్నారు. అదే అజ్ఞానము. ఇంక పంపించాడు విరాటరాజు అందరి రాజులకు ఆహ్వానములు. ద్రుపద మహారాజు వచ్చాడు మహాసైన్యముతో. రుక్మిణి తండ్రి వచ్చాడు భీష్మకుడు. అందరు వారి పరివారములో వచ్చారు. ఆ భీష్మకుడు తన కుమారునితో తన పరివారముతో వచ్చాడు. ఉగ్రసేన మహారాజు వచ్చాడు. యాదవరాజులందరు వచ్చి చేరిపోయారు. వారితో బాటు సుభద్ర, అభిమన్యుడు, రుక్మిణి సత్యభామ వీరందరు వచ్చారు పరివారము. శశికళ వచ్చింది. ఎందుకో వారికి తెలియదు. విరాటరాజు కుమార్తె వివాహము అని తెలియదు. ఎవరికిస్తారో తెలియదు. ఆనాడు లగ్నపత్రికలంటూ లేవు. మనుష్యులతో పంపించే వార్తలే. ఆనాటి రాజులు ఈ భటులతో తమ తలంపులు పంపేవారు కాదు. చాలా secret గా వుండేది. ఏది సమానమైన రాజులకు గాని వారి భావములు గాని వూహలుగాని సర్తింపచేసే వారు కాదు. ఈ విధముగా అందరు చేరినారు వివాహమునకు. దాప్పగా ఏర్పాటుగావిస్తూ వచ్చిడు విరాటరాజు. అక్కడకు చేరిన తరువాత అర్జుననకు తెలిసింది శశికళ వుంటున్నదని. అభిమన్యునికే ఈ ఉత్తరని ఇచ్చి వివాహము చేస్తున్నామని తెలిసింది. బ్రాహ్మణులుంటారు కదా! రెండైనా తప్పులేదు మూడైనా తప్పులేదు అనేకరకములుగా చెప్పారు. సుభద్ర మెత్తగా అతనితో చక్కగా మాట్లాడుతూ నవ్వుతూ నీకేమి తక్కువ పెండ్లిండ్లు. నీకొడుకు కూడా అట్లా చేయి. నేను ఆరుమంది భార్యలం. నీకుమారునకు కూడను చేయాలని చెప్పింది. తమాషాగా. ఆనందంగా జరిగిపోయింది. తరువాత శశికళ. ఆనాటి వారి భావాలు ఎంతగా ప్రభవాలో యోచన చేసుకోండి. నిజంగా తన భర్తని ఇంకొకరికి ఇచ్చి వివాహము చేస్తున్నారంటె ఆమె కంటి ధారలతో కృంగిపోవలసిందే. అందరికంటె ఎక్కువ ఆనందపడుతున్నది శశికళ. ఈ వస్తు నా వస్తు అని చెప్పుకోటానికి నాకు యేమి అధికారము వుంది. భగవంతుని సంకల్పముతో యింతమందికి ఈ వస్తు అధికారమో. అందువల్ల ఉత్తరను తీసుకువచ్చారు. చక్కగా వివాహము జరిగింది. ఈ వివాహము లోపల ప్రతి దానికి శశికళే పెద్దగా వచ్చింది.

ఈ విధంగా జరిగి ఒక పెద్ద మీటింగు జరిగింది. ఈ పాండవులు ఎక్కడ వుండాలి. ఎందుకంటె అందరు రాజులు చేరినారక్కడ. ఈ అభిమన్యుని పెండ్లికని అందరు

బంధువులు వచ్చి చేరిపోయారు. కౌరవులను ఎదుర్కొవాలి. ఒక్కొక్కరు ఒక్కొక్క విధముగా చెబుతూ వచ్చారు. కృష్ణుడు చెప్పాడు. మొట్టమొదట మీరు ధృతరాష్ట్రునికి నమస్కారంచేయండి. దుర్మార్గుడైనప్పటికి, దుష్టుడైనప్పటికి నీకర్తవ్యమును నీవు వదలకూడదు. మేము ఎక్కడ వుండాలి అని అడగండి. మీయొక్క పూర్వము రాజ్యము నందిస్తే సంతోషమే. లేకపోతే తరువాత మనము వేయవలసిన ప్లానులు వేస్తాము. నాలుగు రకములు వున్నాయి. మనము మొట్టమొదట న్యాయముగా వెడదాము. తరువాత తనయొక్క ప్రార్థనతో అంగీకరిస్తాము. సామ దాన భేద దండోపాయము. పాండవులు యీనాటికి ఏనాటికి అతని మాటనే పాటించాం. ఏమైనా చెప్పని. ఈనాడు అట్లాకాదు. మనకు అనుకూలమైనట్లు వస్తే సరి, అనుకూలమునకు విరుద్ధముగా వస్తే కృష్ణుని పైన ద్వేషమే. అందువలనే పంచపాండవులలో వున్న భక్తి ప్రపత్తులు ఒక్క వ్యక్తియందు కూడను కనుపించటము లేదు. అరణ్యములో బాధలు అనుభవించారు. ఇంద్రప్రస్థములో, హస్తినాపురములో కావలసినన్ని బాధలు అనుభవించారు. లక్క గృహములో పెట్టి అగ్ని పెట్టారు. భీముని పాములతో చంపి నదిలోకి త్రోసివేశారు. అన్నములో విషము పెట్టి పంచపాండవులకు యిచ్చారు. ఎన్నిచేసినప్పటికి అప్పుడు కూడా కృష్ణార్పణం అని భుజించటము. అది అచంచల భక్తి. అది ఏకైక భక్తి. అదే సాధ్వి భక్తి. అదే పరాభక్తి. ఆవిధమైన భక్తితో వుండటం చేత పాండవులు కలియుగములో కూడను వారి ప్రభావము ఆదర్శవంతముగా నిల్చిపోయింది.

అద్వితీయమైన భక్తి. కష్టమునందుగాని నష్టమునందుగాని నిందలకుగాని నిష్ఠూరములకుగాని అన్నింటికిని మాకృష్ణుడే. అదేని జమైన శరణాగతి. ఆశరణాగతి చేసినవానికి తానే అన్ని చూసుకుంటాడు. స్వామి నాయొక్క జీవితమును ధన్యము చేయండి అని కోరుతూ వచ్చారు. వారికి కావలసిన కిరీటము అదొక్కటే. ఈనాడు మనము యింత బంగారము తీసుకుపోయి కంసాలి వానికిచ్చి డిజైన్ చెయ్యాలి యీవిధమైన మోడల్ లో వుండాలి అని మాత్రము యిస్తున్నాము. దానియొక్క weight తీసుకొని. అంతేగాని నా gold అగ్నిలో వేయకూడదు సుత్తితో కొట్టకూడదు విరగకూడదు ముక్కలు చేయకూడదు అంటే యింక నగ ఎట్లా తయారౌతుంది. పూర్తిగా వాని చేతికి యివ్వండి. ఏ డిజైన్ చెయ్యాలో చెప్పండి తాను ఎంత weight యిచ్చారో మరల తీసుకునేటప్పుడు అంత weight చూసుకోండి. అంతేగాని మిగతా దాంట్లో ప్రవేశించే అధికారము మీకు లేదు. అప్పుడు ఆయన నీ gold తీసుకొని డిజైన్ చేస్తాడు. అట్లానే పాండవులు మాకు శాంతి అనే కిరీటము మా తలలో చేర్చుకుంటే అంతే ఏమిచేస్తాడో ఎట్లా చేస్తాడో ఏమైనా చేసుకోని.

సంధి సమయము లోపల ధృతరాష్ట్రుని దగ్గరకు వెళ్ళాడు కృష్ణుడు. జగన్నాథుడు లోకనాథుడైనవాడు ఒక ఎంబాసిడర్ గా వెళ్ళాడు పాపం. కారణం ఏమిటి? వారు నాకు పరమ భక్తులు భక్తుల కోసం ఏమైనా చేస్తాను. ఈసంభాషణ

లోపల ధృతరాష్ట్రుడు ప్రశ్నిస్తాడు. కృష్ణా కౌరవులు, పాండవులు యిద్దరు అన్నదమ్ముల బిడ్డలే. వారు నీకు ఒకన్న వీరు నీకు ఒక కన్నే. కాని నీవు చాలా పక్షపాతము చూపుతున్నావు. ధర్మజులవైపు నీవు రాయబారిగా వచ్చావు గాని కౌరవుల పరిస్థితి ఏమిటి? చెప్పాడు కృష్ణుడు కౌరవులు, పాండవులు యిద్దరు నాకు ఒకటే. ఇరువురికి సత్కీర్తి రావాలని నేను సంధికి వచ్చాను అన్నాడు. ఇరు వంశములు కూడను భద్రముగా వుండాలి. కాని నీవు యీ పుత్ర వాత్సల్యము చేత దుర్మార్గులైన కుమారులను నీవు అనేక రకములుగా encourage చేస్తున్నావు. యిది చాలా తప్పు. దుర్మార్గులైన కొడుకును చూస్తే ఒక విధమైన మలముగా భావించు. నీ దేహము లో వున్న మలినమును పరిశుద్ధము గావించుకోటం లేదా. ఈ దుర్యోధన దుశ్శాసనాదులు ఎంతక్రూరమైన కార్యాలను పాల్గొంటున్నారు. అని చాలా గట్టిగా బోధించాడు భీష్ముడు, కృపాచార్య, అశ్వత్థామ సరి సరి చక్కని మాట అని వారు సంతోషించారు. ఇది కేవలము రాజులకు మాత్రమే కాదు బాధ. నిరపరాధులైన ప్రజలు ఎంతమందో యిందులో ప్రాణములు వదులుతారు. కనుక యిది మంచిది కాదని కృష్ణుడు ఎన్ని విధములుగానో బోధించాడు. అంతే కాదు. పాండవులు నిన్ను ఏమి దూషించరు. ఆనాటి మొదలు యీనాటి వరకు చాలా గౌరవముగా వుంటున్నారు. నిన్ను ప్రార్థించమని పదేపదే చెప్పాడు. మా యింద్రప్రస్థము మాకు యివ్వటానికి యిష్టము లేకపోతే మా ఐదు మంది అన్నతమ్ములకు ఐదు గ్రామములైనా యిచ్చివేయమన్నాడు. వారందరు యీ రాజ్యములో ప్రవేశిస్తున్నారు. అలాంటి సమయములో పల వారు వస్తే ఎక్కడ వుండాలి. ఇంతకాలము వారిన్నాళ్లు పరుల యిండ్లలో వుంటున్నారు. వారు వచ్చిన తరువాత వారి స్వంత యిండ్లలో వుండనక్కర లేదా? ఎన్ని కష్టములకో గురై పోయినారు పాండవులు. ఆకులు అలములు మేసి పశువులవలె జీవించారు. ఈ విధముగా కష్టపడింది చాలకుండా యిప్పుడు వీరికి యే విధముగా ఏర్పాటు చేయకుండా పోతే యిది మహాపాపమన్నాడు. అప్పుడు ధృతరాష్ట్రుడు అడిగాడు. వారిపైనున్న యీ ప్రేమ వాత్సల్యములు వెయ్యింట ఒక భాగమైన లేదా నా కుమారులపైన అన్నాడు. యద్భావం తద్భవతి. ఎవరు ఏ విధముగా నన్ను తలుస్తారో వారికి ఆ విధముగా నేనుంటాను. ఎంత మాత్రమున ఎవ్వరు తలచిన అంత మాత్రమే నేను. సముద్రములో కావలసినంత నీరు వుంటున్నది. చిన్న గిన్నె తీసుకుపోతాడు. ఒకడు పెద్ద గిన్నె తీసుకుపోతాడు. ఎవరెంత తీసుకుపోతే అంత నీరువస్తుంది. పాత్రభేదములే గాని దానిలో నీటి భేదము లేదన్నాడు. ఇదేమి కృష్ణా! నీవు కేవలము పాండవుల పక్షముగానే మాట్లాడుతున్నావు గాని. నేను పాండవులకు వున్న సన్నిహిత సంబంధము ఏమిటి? నా కొడుకులకు నేను వుండిన ద్వేషము ఏమిటి? అని ప్రశ్నించాడు ధృతరాష్ట్రుడు.

ధృతరాష్ట్రా! నేను సత్యమును పలుకుతున్నాను సభలోపల. నాకు లోపల ఒకటి బయట ఒకటి లేదు. నాది రెండింటి యందు ఒకటే. అదే Proper Study of

529058911

man kind is man. నా thoughts, నా words, నా action ఒకటివే. కనుక యీ సభ అంతా విన్నప్పటికి ఫరవాలేదు. నేను సత్యమునే చెప్తున్నాను అనమన్నాడు. దేహమునకు ఎన్ని భాగములో నీకు తెలుసునా? గుడ్డివాడు నీకు తెలియదు. మొట్టమొదట శిరస్సు. ఆ శిరస్సు భుజము పైన ఆధారపడి వుంటుంది. ఈ భుజములు కడుపుపైన ఆధారపడి వుంటున్నాయి. ఈ కడుపు కాళ్ళపైన ఆధారపడి వుంటున్నాయి. నకుల సహదేవులు కాళ్ళవంటి వారు. stomach భీముడు. భుజములు అర్జునుడు. నా శిరస్సు ధర్మరాజు. యిలాంటి శరీరములో కృష్ణుడు heart వంటివాడుగా వున్నాడు. కనుక యీ దేహమునకు heart ఎట్టి సన్నిహిత సంబంధమో పాండవులకూ నాకు అట్టి సన్నిహిత సంబంధము. అన్నాడు. heart లేకపోతే body లేదు. body లేకపోతే heart ను గుర్తించటానికి వీలుకాదు. పాండవులవలనే కృష్ణుని యొక్క కీర్తి. కృష్ణుని వలనే పాండవులకూ విజయము. ఇవి రెండు అన్యోన్య ఆశ్రయము. అవినాభావ సంబంధము. ఈ మాటతో సభ అంతనూ కదిలిపోయింది. పాండవులపై యింత ప్రేమ వుండిన కృష్ణుడు ఎవ్వరూ యితనిని జయించలేరు అన్నారు. అందరు సభలోని పెద్దలు, ధృతరాష్ట్ర కృష్ణుని మాట జవదాటవద్దు నీకు వినాశకాలము వచ్చినప్పుడే విపరీత బుద్ధులు వస్తాయి. కొడుకులు నోరు మూయించు వారు వస్తునే వారి యింద్రప్రస్థము వారికి యిచ్చివేయి. భీష్ముడు కూడను గట్టిగా చెప్పాడు. కేవలము దుర్యోధనుడు కత్నితమైన కర్ణుని మాట వింటున్నాడు. అప్పుడు చక్కగా చెప్పాడు కృష్ణుడు. కర్ణునికి అప్పుడే ఐదు ప్రాణములు పోయినాయి అన్నాడు. ఇంక ఆరవ ప్రాణము అర్జునుని చేతిలో వుంటున్నది. కర్ణుడు కూడా ఆ సభలో వుంటున్నాడు. ఏమిటి ఐదు ప్రాణములు పోవటమని ప్రశ్నించాడు. మొట్టమొదటిది తల్లి నదిలో వదలిపెట్టింది. తల్లి ప్రేమకే గురికానటువంటి వాడు తల్లితోపాటు ఒక తరం పోయింది అంటారు. తల్లి ప్రేమకే గురికానటువంటి వాడు కర్ణుడు. కాబట్టి ఒక ప్రాణం పోయింది. రెండవది. ఇంక తండ్రి సూర్యుడు. అతను యెంతో ప్రేమతో యిచ్చిన కవచాన్ని అంతా ధారపోసుకున్నాడు. అతని ప్రేమ పోయింది. ఇంద్రుని వల్ల కుండలాలు పోయినాయి అది మూడో ప్రాణం. ఇంక నేను ఎంతో బోధించాను అతనికి కర్ణా యిది మంచిది కాదని. నా బోధనలు వినలేదు. దానితో నాల్గవ ప్రాణం పోయింది. తదుపరి గురువైన పరశురాముని శాపానికి గురియైనాడు. లోకములో వుండేది తల్లి, తండ్రి, గురువు దైవము. కాబట్టి తల్లిప్రేమా పోయింది. తండ్రి ప్రేమా పోయింది. గురువు ప్రేమాపోయింది. దైవము ప్రేమా పోయింది. ఇంద్రుని యొక్క ప్రేమ పోయింది. ఆ యింద్రుని యొక్క కుమారుడే యీ అర్జునుడు. అర్జునునితో ఆరవ ప్రాణం పోతుంది. కనుక కర్ణుడు యిప్పుడు పూర్ణప్రాణముతో లేడు.

ఈ మాట వినేటప్పటికి కర్ణునికి కోపం వచ్చింది. కాని సత్యములే యివన్నీ. ఈ సమయాన్ని పురస్కరించుకొని కృష్ణుని బంధించి చంపాలని ప్రయత్నము

చేసాడు. పరుగెత్తి వచ్చాడు పాపం విదురుడు. కృష్ణుని కాళ్ళు పట్టుకున్నాడు. స్వామి! ఇంక ఎక్కువ కాలం మీరీ సభలో వుండకూడదు. పోదాం రండి అన్నాడు. తాను చెప్పాడు విదురా! నీవు భయపడ వద్దు. ఏమి చేయగలరో అది కూడా చూద్దాము అని ధైర్యంగా నిల్చాడు. ఆ సభలో చెప్తున్నాడు కృష్ణుడు. ఉన్న సత్యాన్ని విన్నవించిన కృష్ణుని ఏమి చేయాలనుకున్నారో అది తప్పక చేయండి అని అన్ని పారవేసి నిల్చున్నాడు. ఎక్కడివారక్కడ స్థంభించిపోయారు. ఆ యొక్క సభలో కృష్ణ పరమాత్మకు జై అని దద్దరిల్లిపోయాయి. ఇంక వారు దీనికే మాత్రము ఒప్పుకోరనుకున్నారు. అక్కడ చెప్పేసి వచ్చాడు.

పచ్చని రాజవంశవని పాడొనరింప జనించినాడు కా
ర్చిచ్చయి ఆరేడు సూతసుతు స్నేహంబు దానికి తోడుగాడుపై
కచ్చెలు రేపె నా శకునిగాడు రగుల్కొనె మంట మింటివి
వ్వచ్చుని నింటు నింక శరవర్షము తప్పదు విశ్వశాంతికై.

అంతా కూడా శాంతి కోసమే. ఇంక వెళతానని చెప్పాడు. సభ అంతా అదిరిపోయింది. నిశ్చబ్దమైపోయింది. దుర్యోధన, దుశ్శాసన, కర్ణ, శకుని వీరంతా నిర్వీర్యులై పోయారు. జీవచ్ఛవములవలె పడిపోయారు. కొంతసేపయ్యాక వారి భావాలు ఒకరికొకరు చెప్పుకుంటూ లేచారు. తిరిగి వచ్చాడు అర్జునుని దగ్గరకు. నమస్కారం చేసాడు అర్జునుడు.

తెమ్ము ధనుంజయా! విధి బలీయము న్యాయము గెల్చు నిల్చు స
త్యమ్ము నశించు స్వార్థము సదా యుగధర్మమిదే గదా యిక
న్నాను మిక నంత్యకాలమున నూర్వురు బిడ్డల తండ్రినైన పిం
డమ్మిడు దిక్కు కల్గ రకొటూ గ్రహచారము తప్పి వచ్చినన్.

ధృతరాష్ట్రునికి నూరు మంది బిడ్డలున్నారు. కట్టకడపటికి ఒకడైనా పిండమిచ్చే వాడు వుండడు లే. అన్నాడు. ఈ విధమైన ప్రతిజ్ఞను చేసి కృష్ణుడు వచ్చేసాడు.

కృష్ణుని యొక్క తత్వములో న్యాయము, ధర్మము, ప్రేమ అనేవి పుట్టిపడింది. దీనికే లొంగనప్పుడు యింక యుద్ధానికి సిద్ధం కావల్సిందే కదా! ఎన్నివిధములో చెప్పి చూచాడు. కానీ యీ దుర్మార్గులను యీ మనసు కరిగేవుంటుందంటిది కాదు. ఎందుకంటే అది విపరీత బుద్ధి. వినాశకాలము. ఎంత చెప్పినా దైవము వచ్చి దానిని తుడిచినా అది పోదు. బొగ్గులు తెల్లగా చేయాలంటే పాలతో కడిగితే తెల్లగా అవుతుందా? పాలు కూడా నల్లబడి పోతాయి. సబ్బుతో తోమితే తెల్లగా అవుతుందా? సోప్ కూడా నల్లగా అయిపోతుంది. ఈ బొగ్గులు తెల్లగా చేయాలంటే ఏమి చేయాలి? బొగ్గ యేరీతిగా అయింది. అగ్నిలో వేసినప్పుడు అది బొగ్గ అయింది. ఆ బొగ్గ తిరిగి అగ్నిలో వేయి. బాగా కాలికాలి తెల్లగా ధూళి అయిపోతుంది. కనుక నీవు దీనిని పాలతోగాని సోప్ తోగాని కడగటానికి ప్రయత్నం చేస్తే ప్రయోజనంలేదు. కనుక యీ దుష్టచతు

హృదయము బొగ్గులతో సమానము. వారిని మంచి మాటలతో కదిపితే ప్రయోజనం లేదు. మన మాటలకు కూడా విలువ పోతుంది. చక్కగా సభ అందరికీ కృష్ణుడు ఎలాంటి బోధ చేశాడు. ఎలాంటి ధర్మం బోధించాడు. ఎలా సంధికి ప్రయత్నం చేశాడు అనేది సర్వులకు తెలిసి పోయింది. కనుక భగవంతుడేది చెప్పినా, ఏది చేసినా, ఏది చూసినా అంతా న్యాయం ధర్మం తప్ప యే మాత్రం నడచదు. కాని ప్రజలకు యీ సత్యాన్ని గుర్తించే యోగ్యత లేదు. వాళ్ల బుద్ధి అంతనే వుంటుంది. ఎటువంటి కత్తాలు తెచ్చి ఎంత తోమినా నలుపు నలుపే గాని తెలుపు రాదు. అది రానే రాదు. గొట్టం తోక పట్టుకొని సాగ దీసినా అంతే వుంటుంది కాని సాగదు. ఇంక యీ దుర్మార్గులకెన్ని విధాల చెప్పినా వస్తుందా? వుండేదే అంత. కనుక యీ కౌరవులతో మనకేమాత్రం పని లేదని వెనక్కి వచ్చాడు.

కాలకూటమున అమృతము సృజింపవేలా
భయద దావాగ్నిలో మల్లెపూలు వెదజల్లుట మేలా
ముష్కరుల వైరాల హితోక్తులు వేలా
గుణజాల! ఏల యీ సంధి మాటలిక గోపాలా!

ఈ సంధి మాటలే వద్దింక మనకి. ఇదంతా కేవలం దుర్బుద్ధులతో నిండిన సభ. ఎవరు అంత మహా సభలో దుర్మార్గులు విరోధులైన వారి దగ్గర యింత గట్టిగా చెప్పే అధికారం ఎవరికి వుంటుంది? ఒక్క దైవానికి మాత్రమే. కనుకనే కృష్ణుడు యీ విధంగా దిగ్విజయాన్ని సాధించాడు. అందువల్లనే భగవద్గీతలో కట్టకడపటికి

యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః
తత్ర శ్రీర్విజయో భూతిర్ధ్రువా నీతిర్మతిర్మమ.

అన్నారు. ఎక్కడ కృష్ణుడు, ఎక్కడ పవిత్రమైన భక్తి యీ రెండూ చేరి వుంటాయో అక్కడ నను విజయము. అక్కడే నను సుఖము. అక్కడే నను స్వర్గము. అక్కడే నను ఆనందము అని చెప్పాడు.